క్లుప్తంగా

దేవాలయ హుండీ లెక్కింపు



హుండీలో కానుకలు లెక్కిస్తున్న అధికారులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో బుధవారం హుం డీని లెక్కించారు. హుండీలోని కానుకలను లెక్కించగా ఈసారి రూ.2,47,588 నగదు రూపేణ ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి, ఈఓ వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవాలయ చైర్మన్ సీహెచ్.విద్యాసాగర్, బైర బోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాసరెడ్డి, పెద్దయ్య, ఎం.రాజలిం గం, అనిల్, రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

18 నుంచి ఉమామహేశ్వర కల్యాణోత్సవాలు

అర్వపల్లి : అర్వపల్లి శివారులోని చిన్నగుట్టపై ఉన్న ఉమామహేశ్వరస్వామి కల్యాణ మహో త్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు కల్యాణ మహోత్సవాలు జరగనున్నాయి. 18న ఉద యం అఖండ దీపారాధన, గణపతిపూజ, అం కురారోహనం, రుద్రాభిషేకాలు, రాత్రి 10 గం టలకు కల్యాణ మహోత్సవం జరుగనుంది. 19న అన్నపూజ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకుడు పులిచెర్ల మల్లిఖార్జున్ తెలిపారు. కాగా ఉత్సవాలకు సంబంధించి గుట్టపై ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

20న కలెక్టరేట్ ఎదుట ధర్నా



మాట్లాడుతున్న రాధాకృష్ణ

పెన్‌పహాడ్ : పంచాయతీ సిబ్బంది పాదయా త్రకు మద్దతుగా ఈ నెల 20న సూర్యాపేట కలె క్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవం తం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసరాలకు అను గుణంగా నెలకు రూ. 26వేలు ఇవ్వాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో రణపంగు కృష్ణ, ధనియాకుల శ్రీనివాస్, రణపంగ వెంకటయ్య, నర్సయ్య, విగ్నేష్, నాగరాజు, లచ్చయ్య, గోవయ్య, సైదులు, సత్యం పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత



వట్టిఖమ్మంపహాడ్‌లో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న హెచ్ఎం

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో అల్పాహారం అందజేస్తున్నారు.

మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్‌గా సత్యం



తిరుమలగిరి : మున్సి పాలిటీ పరిధిలోని లాల్ పురంలోని మల్లికార్జున స్వామి దేవస్థానం నూ తన చైర్మన్‌గా ఇదే గ్రా మానికి చెందిన ముత్తినేని సత్యాన్ని నియమిస్తూ దేవాదాయశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా వేముల దేవయ్య, చెవు గోని శ్రీను, కొమ్ము ఉపేంద్ర, ముద్దసాని అం జయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తన నియామకానికి సహ కరించిన జిల్లా విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యుడు గాదరి కిశోర్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ధ్వజస్తంభానికి జలాభిషేకం



జలాభిషేకం చేస్తున్న మహిళలు

నూతనకల్ : వెంకెపల్లి గ్రామంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తు లు గురువారం జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారా మయ్యస్వామి, శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య సహి త, శివలింగం, నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో భాగంగా ధ్వజ స్తంభానికి భక్తులు జలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపం డితులు అంకురార్పణ, గణపతి పూజ, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరిపారు. ఈ కార్యక్ర మంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



భానుపురి : నివాళులర్పిస్తున్న నాయకులు



సూర్యాపేట : సపవత్‌తండాలో..



తిరుమలగిరిలో..



తుంగతుర్తి : దేవునిగుట్టతండాలో..



చివ్వెంల : ఎస్టీ మినీ గురుకులంలో..

భానుపురి : సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లం బాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద లం బాడీ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ హరీష్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి సందర్భంగా జిల్లా కు రూ.2 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ నాయక్, నియో జకవర్గ అధ్యక్షుడు నరసింహ నాయక్, వీరన్న నాయక్, రవి నాయక్, నాగు నాయక్, శివ నాయక్, సుమన్ నాయక్ పాల్గొన్నారు.

సూర్యాపేట : శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మండల పరిధిలోని సపవత్ తండాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ లాలునాయక్, ఉప సర్పంచ్ సురేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మప్రచార్ జిల్లా కార్యదర్శి గుగులోతు జైల్‌సింగ్, గణేష్, హెచ్ ఎం శ్రీలత, ఉపాధ్యాయులు లక్ష్మి, పద్మ, ప్రతిభ, ఉమ, శ్రీను, సుజాత, బుజ్జి, సంధ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను తిరుమలగిరిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎం పీపీ కొమ్మినేని సతీష్, యాకూబ్‌నాయక్, కిష్టు నాయక్, మోహన్‌బాబు, జెమ్మిలాల్, శ్రీనునాయక్, మహేష్, రవీందర్, బిచ్చునాయక్, నరోత్తమ్‌రెడ్డి, సందీప్ నేత తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని దేవునిగుట్టతండా లో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలను బుధవారం గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు తాటికొండ సీతయ్యలు సేవాలాల్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు ఈరోజీ, పూజారి బాలాజీనాయక్, భాస్కర్, జగన్, దేశ్య, ఉపేందర్, రవి, రమేష్, సక్రు, సురేష్, వార్డు సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూర్ (ఎస్) : స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని ఏపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధు లుగా అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అంద జేశారు. కలెక్టర్‌గా మోనా, ఎండీఓగా మనోజ్, ఎం ఈఓగా రియాజ్, హెచ్ఎంగా షహజాద్, విద్యా కమిటీ చైర్మన్‌గా నవీల అభిలాష్ పాత్రలు పోషిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు జాఫర్ షా అలీ, ఉపాధ్యాయులు రేణుక, పద్మ, వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రిగా శిగ ఉమామహేష్, జెడ్పీ చైర్మన్‌గా షేక్ నాజియాతబస్సుమ్, కలెక్టర్‌గా ఆకారపు దీక్షిత, డీఈఓగా శిగ హేమంత్, ఎంపీడీఓగా సిద్ధు, ఎం ఈఓగా శిగ నబీష్, హెచ్ఎంగా రింగు రిషిమాధవ్ పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు సాటిక సుధాకర్, కె.తబిత, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, ఆర్. సుగుణ, జి.ఇందిర, వెంకటే శ్వర్లు, మధుసూదన్‌రావు, మంజుల పాల్గొన్నారు.



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ధర్మభిక్షం సేవలు మరువలేనివి



తుంగతుర్తిలో ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐసీసీ నాయకులు

తుంగతుర్తి : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, కామ్రెడ్ ధర్మభిక్షం సేవలు మరువలేనవని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్ర టరీ గుగులోతు రాజారాం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్మభిక్షం 101వ జయంతి సం దర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారం మాట్లాడారు. ధర్మభిక్షం పోరాట స్ఫూర్తి నేటి తరానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నోపోరాటాలు, ఉద్యమాలు చేసిన మహ నీయుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్, హమాలీ కార్మికులు లక్ష్మ య్య, నర్సయ్య, నజీర్, సతీష్, హైమద్, ఆం ద్రయ్య, బాలకృష్ణ, మురళి, వీరస్వామి, ఎల్లయ్య, మల్లయ్య, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గౌడల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ధర్మభిక్షం

ఆత్మకూర్(ఎస్) : గౌడల ఐక్యతకు, అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్య క్షుడు జలగం మల్లేష్‌గౌడ్ అన్నారు. బుధవారం ధర్మ భిక్షంగౌడ్ 101వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని నసీంపేటలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ఎంపీగా పేదల కోసం పనిచేసిన మహానేత ధర్మభిక్షం అన్నారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సోమన్న, గున గంటి వెంకన్న, మూల వెంకటగిరి, కాంపాటి సైదు లు, భిక్షం, ఎల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు

మద్దిరాల : లయన్స్‌క్లబ్ నూతన క్యాలెండర్‌ను లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్‌రావు మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డీసీ మెంబర్ రణం చంద్రశేఖర్, ఆర్‌సీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్‌సీ హనుమం తరావు, క్లబ్ ప్రెసిడెంట్ రమేష్, ఆర్‌సీ మెంబర్ నూకల వెంకట్‌రెడ్డి, నెల్లుట్ల రమేష్, మండల అధ్య క్షుడు కారంపూడి సతీష్, ట్రెజరర్ ముత్తినేని రమే ష్, కార్యదర్శి జంబారపు అశోక్, ప్రోగ్రాం చైర్మన్ తులసీదాసు, దండె శ్రీనివాస్ పాల్గొన్నారు.

అప్రకటిత కరెంట్ కోతలను నివారించాలి



భానుపురి : విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : చీదెళ్ల సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

భానుపురి : అప్రకటిత కరెంట్ కోతలను నివారిం చాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. విద్యుత్ కోతలను నివారించాలని డిమాం డ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో రైతులతో కలిసి స్థానిక విద్యుత్ శాఖ ఎస్సీ కార్యాలయంలో ఎస్ఈ పాల రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో, పత్రికల్లో వ్యవసా యానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని ప్రగల్భా లు పలుకుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్యయాదవ్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్ కుమార్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని విన య్‌గౌడ్, తెలంగాణ జన సమితి పట్టణ అధ్యక్షుడు బంధన్‌నాయక్, ఎస్టీ సెల్ పట్టణ కన్వీనర్ సతీష్ నాయక్, మైనార్టీ నాయకులు ఖలీల్, నాయకులు సుమన్, కృష్ణ, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అక్రమ కరెంట్ కోతలు ఎత్తివేసి పం టలను కాపాడాలని సీపీఎం మండల అధ్యక్షుడు రణపంగ కృష్ణ అన్నారు. చీదెళ్ల గ్రామంలోని సబ్ స్టేషన్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోర్ల కింద వేల ఎకరాల్లో పంటలు సాగు చేసుకున్న రైతులు కరెంట్ కోతల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాలు పొట్టకు వచ్చిన దశలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి నాణ్యమైన విద్యుత్‌ను పగటి పూటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆపరే టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మడ్డి అం జిబాబుగౌడ్, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, చినపంగి వెం కన్న, రాములు, పిచ్చయ్య, మురళి, వెంకన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

నాగారం : మోడల్‌స్కూల్స్‌లో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గడువును ప్రభుత్వం ఈ నెల 22 వరకు పొడిగించినట్లు పసు నూర్ మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కె.రమేష్ తెలిపా రు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడారు. 6వ తరగతిలో 100సీట్లు, 7నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు. విద్యార్థులు మార్చి 22వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 16న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కస్తూరిబా పాఠశాల పరిశీలన

మద్దిరాల : 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని జెండర్ అండ్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ మొబైలైజింగ్ ఆఫీసర్ వై.రాం బాబు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ ఎస్.ప్ర తాప్, సిబ్బంది సీఆర్‌టీ ఎం.నాగమణి, సీహెచ్.అ నూష, జి.మీనా, పి.మంజుల, జానిబేగం, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



రాజమ్మ(ఫైల్)

సూర్యాపేట : మున్సిపా లిటీలోని పరిధిలోని పిల్లల మర్రి గ్రామంలో 110 సం వత్సరాల వృద్ధురాలు మృ తి చెందింది. పిల్లలమర్రి గ్రామానికి చెందిన బట్టు రాజమ్మ (110) బుధ వారం మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. వారం క్రితం వరకు తన పనులు తానే చేసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

అంధత్వ రహితమే లక్ష్యంగా 'కంటి వెలుగు'



పెన్‌పహాడ్ : మేగ్యాతండాలో కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ



తిరుమలగిరి : మాలిపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్లు

పెన్‌పహాడ్ : అంధత్వ రహితమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ అన్నారు. బుధ వారం మండల పరిధిలోని మేగ్యాతండాలో తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెం డో విడత కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించారు. నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారులు స్వాతి, స్రవంతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మాలిపురం పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్ర మాన్ని కౌన్సిలర్లు కేశిడి సరళాయాదవరెడ్డి, కుదురు పాక శ్రీలతారాజులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, సీహె చ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, లలిత, మున్సిపల్ మేనేజర్ ఖదీర్, శ్రీనివాస్, లక్ష్మా రెడ్డి, సృజన, విజయ, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కుట్రలో భాగంగానే మనుస్మృతి పుస్తకావిష్కరణ



నిరసన తెలుపుతున్న నాయకులు

దురాజ్‌పల్లి : రాజ్యాంగాన్ని మారుస్తూ మనుస్మృ తిని అమలు చేయాలనే ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగం గానే బుధవారం హైదరాబాద్‌లో మనుస్మృతి పుస్త కాన్ని ఆవిష్కరించారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. మనుస్మృతి పుస్త కావిష్కరణకు నిరసనగా బుధవారం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి ప్రతు లను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు ఉదయ్, రవి, నాగరాజు, నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణమాఫీ



మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి, తదితరులు

సూర్యాపేటరూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాల్లో రూ.2 లక్షలు ఒకే విడతలో మాఫీ చేయడం జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం హాత్ సే హాత్ జో డో యాత్రలో భాగంగా సూర్యాపేట మండలంలోని దాస్ తండా నుంచి శాంతినగర్, లక్ష్మీతండా మీదు గా రాజ్‌నాయక్ తండా వరకు పాదయాత్ర నిర్వ హించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మా ట్లాడారు. సొంత ఇంటి స్థలం ఉన్న పేదవారికి ఇల్లు నిర్మించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్ష లు ఇస్తుందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వ నున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా మాటలతో మభ్యపెట్టమని, ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. కార్యక్రమం లో గటు శ్రీను, ధరావత్ వెంకన్న నాయక్, బాలెంల సర్పంచ్ రామసాని రమేష్ నాయుడు, మాజీ సర్పం చ్ మారిపల్లి ప్రభాకర్, పాలవరపు వేణు, రవి నాయక్, పెద్ద పాండు, కౌన్సిలర్ షఫీ ఉల్లా, చొక్కయ్య గౌడ్, పరశురాములు పాల్గొన్నారు.

2024లో కాంగ్రెస్‌దే అధికారం

తిరుమలగిరి : 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంకెపల్లి సుధీర్‌రెడ్డి అన్నా రు. బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జరుపుతున్న పాదయాత్రకు భారీ స్పందన లభిస్తోం దని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రైతులు, నిరు ద్యోగులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపా రు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, రూ.500లకే సిలిండర్ అందిస్తామన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి సాగుతున్న పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జన రల్ సెక్రటరీ సత్తుమల్లేష్, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి, దయాసాగర్‌రావు, వాసి రెడ్డి రవి పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మాతా జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన క్లబ్ సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని సామాన్యులు సద్విని యోగం చేసుకునేలా క్లబ్ సభ్యులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాబాది వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతరావు, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, నాగుల్‌మీరా, నారాయ ణరెడ్డి, సుధీర్‌రెడ్డి, తొట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కేసీఆర్ విఫలం



నూతనకల్ : మాట్లాడుతున్న సంకినేని



అర్వపల్లి : మాట్లాడుతున్న రామచంద్రయ్య

నూతనకల్ : ప్రజా సమస్యల పరిష్కారంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యాడని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ప్రజా గోసా–బీజేపీ భరోసా కార్యక్రమంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, పేద లకు ఇళ్ల పంపిణీ మొదలగు వాటిని విస్మరించాడని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కాప రవికుమార్, మండల అధ్య క్షుడు మద్ది సంజీవరెడ్డి, జక్కుల ఉప్పలయ్య, మార గాని ముత్తయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌వి ప్రజావ్యతిరేక విధానాలు

నాగారం : బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్ చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మండల కేంద్రంలో బు ధవారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభు త్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ, గ్రామాన బీజేపీ భరోసా సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు చలిగంటి వీరేంద్ర, మల్లేపాక సాయిబాబు, ఎండీ అబీబ్, రమేష్, సోమే ష్, అశ్విన్, మేడేబోయిన యాదగిరి, మొల్కపురి చిరంజీవి, సాగర్, రవి, మహేష్, కిరణ్, యాకూబ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

అర్వపల్లి : ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతు న్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణ పాఠం చెప్పాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం అడివెంలతో పాటు వివిధ గ్రామాల్లో బీజేపీ భరోసా సభలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సాయి బాబా, నియోజకవర్గ కన్వీనర్ కె.రవికుమార్, మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, పాక వీరేష్‌యాదవ్, జిన్నె అశ్విన్, మారపాక రాములు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నూతనకల్ : మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామా నికి చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్త లు గురువారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచం ద్రయ్య మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీజేపీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మం డల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, కప్పల సత్యం, పాదిల సుధాకర్, బంటు పరమేష్, ముత్యం ఆం జనేయులు, మద్దెల వెంకన్న పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

నూతనకల్ : మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేప ట్టాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీ టీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికీ నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకు అను గుణంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.



నూతనకల్ : సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అర్వపల్లి : వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. నీటి సమ స్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై బుధవా రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ముందస్తు సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీకాంత్, ఎంపీడీఓ ఉమేష్‌చారి, ఎంపీఓ సందీప్‌కు మార్, ఏఈఈలు మహేష్, అశోక్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : అధికారులతో సమావేశమైన ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్

వైభవంగా దేవరాజ సేవ



దేవరాజ వాహనంపై ఊరేగింపు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సిం హస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగ ళవారం అర్ధరాత్రి దేవరాజవాహన సేవను వైభవం గా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను దేవరాజవాహనంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇంటింటికీ హారతులిచ్చి టెంకాయలు కొట్టారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.